నమస్తే తెలంగాణ
హైదరాబాద్
హైదరాబాద్- మేడ్చల్
I | హైదరాబాద్, ఆదివారం 26 మే 2024 | HYDERABAD

మాట్లాడుతున్న బల్దియా కమిషనర్ రొనాల్డ్ రాస్

వర్షాకాల ప్రణాళికకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి

అధికారులకు జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డి ఆదేశం

సిటీబ్యూరో: వర్షాకాల ప్రణాళికలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్ ప్రధాన కార్యాలయంలో ఆయన డైరెక్టర్ స్వామి, సీజీఎం, జీఎం, ఇతర అధికారులతో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. డివిజన్ల వారీగా ఉన్న మ్యాన్‌హోళ్లు, డీప్ మ్యాన్‌హోళ్లు, నీళ్లు నిలిచే ప్రాంతాలు తదితర అంశాలను ఎండీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే మ్యాన్‌హోళ్ల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాకాల ప్రణాళికలకు కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు.

4న ఉదయం 8 గంటలకు.. కౌంటింగ్ మొదలు

జిల్లాలో 16 కౌంటింగ్ కేంద్రాలు, ప్రతి హాల్‌లో 14 టేబుళ్లు

శిక్షణ తరగతుల్లో జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్

సిటీబ్యూరో, మే 25, (నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా పారదర్శకంగా జరిగేలా కౌంటింగ్ సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రాస్ కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా శనివారం బంజారాహిల్స్‌లోని కొమరం భీమ్ భవనంలో మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్స్, ఏఆర్‌ఓలకు కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, బల్దియా కమిషనర్ రొనాల్డ్ రాస్ మాట్లాడుతూ జిల్లాలో ఓట్ల లెక్కింపునకు మొత్తం 16 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ ఉంటుందని, కౌంటింగ్ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని, నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా అన్ని సెగ్మెంట్లలో ఓట్ల లెక్కింపునకు ప్రతి హాల్‌లో 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నామని, రౌండ్ల వారీగా కౌంటింగ్ జరుగుతుందని వెల్లడించారు. ప్రతి టేబుల్‌కు ఓ మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జాయింట్ సీఈవో, అడిషనల్ కమిషనర్ (యూబీడీ) జిల్లా ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి సునందరాణి పాల్గొన్నారు.

గ్రేటర్ @ 40 డిగ్రీలు

సిటీబ్యూరో: కిందిస్థాయి గాలుల ప్రభావంతో గ్రేటర్ వాతావరణం మరోసారి వేడెక్కింది. మొన్నటి వరకు చెదురుమదురు వానలతో కొంత చల్లబడిన వాతావరణం.. రెండు మూడు రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో వేడెక్కుతోంది. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠం 40.0, కనిష్ఠం 27.8 డిగ్రీలు, గాలిలో తేమ 31శాతంగా నమోదైనట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. అయితే బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను ప్రభావం గ్రేటర్‌పై ఉండే అవకాశాలు లేవని స్పష్టం చేశారు.

పూర్తయ్యేదెన్నడో..?

నత్తనడకన 'చర్లపల్లి టెర్మినల్'

త్వరితగతిన పూర్తి చేయాలని రైల్వే అధికారులకు ఆదేశాలు

హైదరాబాద్, మే 25 (నమస్తే తెలంగాణ) : నగరంలోని సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ వంటి రైల్వే స్టేషన్ల పై పడుతున్న రైళ్ల ఒత్తిడి, ప్రయాణికుల తాకిడి తగ్గించడం కోసం ఎంతో ఆర్భాటంతో మొదలు పెట్టిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. వాస్తవానికి గత ఏడాది లోనే చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులు పూర్తి చేసి, ప్రయాణికుల సౌకర్యం కోసం అందుబాటులోకి తీసుకురావాలని భావించినా.. ప్రస్తుతం పనుల తీరు ఒక అడుగు ముందుకు, నాలుగు అడుగులు వెనక్కి అన్న చందంగా ఉన్నది.

లక్ష్యం ప్రకారం సాగని పనులు..

చర్లపల్లి టెర్మినల్ పనులు పూర్తి చేసి, ఆ తర్వాత సికింద్రాబాద్ స్టేషన్ రీ డెవలప్‌మెంట్ పనులు మొదలు పెట్టడం వల్ల ఆ స్టేషన్‌పై పడుతున్న రైళ్ల ఒత్తిడిని కొంతవరకు తగ్గించవచ్చని తొలుత అధికారులు భావించారు. కానీ టెర్మినల్ పనులు లక్ష్యం ప్రకారం ముందుకు సాగకపోవడంతో సికింద్రాబాద్ స్టేషన్ అభివృద్ధి పనులు తప్పనిసరి పరిస్థితుల్లోనే మొదలు పెట్టాల్సి వచ్చినట్లు తెలుస్తున్నది.

టెర్మినల్ పనుల పరిశీలన..

వీలైనంత త్వరలోనే చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రారంభించి, అందుబాటులోకి తీసుకొస్తామని, గత ఫిబ్రవరిలో ఎస్‌సీఆర్ జీఎం పేర్కొన్నారు. కానీ మే నెల ముగుస్తున్నా.. ఇంత వరకు అతిగతి లేకుండా పోయింది. ఈ క్రమంలో రైల్వే జీఎం క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. టెర్మినల్ పనులు ఎంత వరకు పూర్తయ్యాయని, ఎందుకు పనులు ఆలస్యంగా నడుస్తున్నాయనేది తెలుసుకోవడం కోసం రైల్వే జీఎం ఈ నెల 23న చర్లపల్లి రైల్వేస్టేషన్‌ను సందర్శించారు. టెర్మినల్ పనులు మొత్తం పూర్తి కావడానికి ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందన్న వివరాలతో తయారు చేసిన నివేదికను ఢిల్లీలోని రైల్వే బోర్డుకు పంపనున్నట్లు తెలిసింది.

₹430 కోట్లు కేటాయింపు

చర్లపల్లి రైల్వే టెర్మినల్ నిర్మాణ పనుల కోసం రైల్వే బడ్జెట్‌లో మొత్తం రూ. 430 కోట్లు కేటాయించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఉన్నత స్థాయి ప్రమాణాలు, సకల సౌకర్యాలతో టెర్మినల్ నిర్మించాలన్న లక్ష్యంతో ఉన్నారు. అయితే అందుకు సంబంధించిన పనుల్లో మాత్రం జాప్యం జరుగుతున్నదని రైల్వే అధికారులు తెలిపారు. టెర్మినల్ ప్రారంభానికి ఇంకా ఎన్ని రోజులు సమయం పడుతుందనే అంశంపై క్లారిటీ రావాల్సి ఉంది.



నిర్మాణంలో ఉన్న చర్లపల్లి టర్మినల్ (ఫైల్)

అడుగడుగునా.. అడ్డంకులే

అక్రమ నిర్మాణాల కూల్చివేత

అడ్డుకునేందుకు సర్కారు పెద్దలతో అధికారులపై ఒత్తిళ్లు

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో అక్రమ నిర్మాణాలపై అధికార యంత్రాంగం ఉక్కుపాదం మోపుతున్నది. మూడురోజులుగా అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు శ్రీకారం చుట్టింది. ఒకవైపు కూల్చివేతలు జరుగుతుంటే.. కొందరు బిల్డర్లు ప్రభుత్వంలోని పెద్ద మనుషులను కలిసి వారి ద్వారా కూల్చివేతలు చేపట్టకుండా ఒత్తిళ్లు తెస్తున్న పరిస్థితి ఉంది. అయినా అధికారులు లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. శనివారం పంచవటికాలనీ, అల్కాపూర్ టౌన్‌షిప్ బిగోనియా సమీపంలో వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు అధికారులు వెల్లడించారు. అల్కాపూర్ టౌన్‌షిప్, హనుమాన్‌నగర్‌కాలనీ, హుడాకాలనీ తదితర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలను గుర్తించామని, వాటిని సైతం కూల్చివేస్తామని తెలిపారు. కొన్నిచోట్ల అక్రమ నిర్మాణాలను నిర్మించి అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు పలువురు బిల్డర్లు యత్నిస్తున్నారని, అలాంటి బెదిరింపులకు పాల్పడే ప్రసక్తే లేదని హెచ్‌ఎండీఏ అధికారులు స్పష్టం చేశారు. కాగా, పంచవటి కాలనీలో సుమారు 2300 గజాల్లోని నిర్మాణాలకు తప్పుడు పత్రాలను సృష్టించి అనుమతులను పొందినట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒకే భవనంలో 72పైగా ప్లాట్లు నిర్మించడం మున్సిపల్ నిబంధనలకు విరుద్ధమైనా.. సదరు బిల్డరు తొమ్మిది నక్షత్రాలు నిర్మిస్తుండటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓ సినీ హీరోపేరిట ఉన్న ఆ డాక్యుమెంటుకు ఎలాంటి లింకు డాక్యుమెంట్లు లేకపోవడం, 2010లో అప్పటి మణికొండ గ్రామపంచాయతీలో పొందిన ఎల్‌ఆర్‌ఎస్‌ను చూపి, తప్పుగా మార్టిగేజ్ పత్రాలను సృష్టించి నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వార్డుల వారీగా.. వాతావరణ సమాచారం

సిటీబ్యూరో, మే 25, (నమస్తే తెలంగాణ) : భారీ వర్షాలను సైతం సమర్థవంతంగా ఎదుర్కొనేలా సరికొత్త కార్యాచరణ ప్రణాళికకు జీహెచ్ ఎంసీ శ్రీకారం చుట్టింది. వాతావరణ శాఖ సమన్వయంతో జోన్ల వారీగా ఉండే వాతావరణ సమాచారాన్ని డివిజన్ల వారీగా 150 వార్డుల్లో అందజేయనున్నది. రాడార్ వ్యవస్థలో గ్రేటర్‌లోని 150 డివిజన్ల పటాలను చేర్చారు. తద్వారా వాతావరణ సమాచారాన్ని క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, అందుకు అనుగుణంగా సహాయక చర్యలను వేగిరం చేస్తున్నట్లు ఈవీడీఎం అధికారులు తెలిపారు. ప్రస్తుతం బేగంపేట వాతావరణ శాఖ నుంచి మూడు విధాలుగా వాతావరణం సమాచారం అందుతోంది. 250 కిలోమీటర్ల దూరాన్ని అంచనా వేసే రాడార్ ద్వారా రాష్ట్రం మొత్తానికి జిల్లాల వారీగా సమాచారం చేర్చుతున్నారు. రెండో విధానం వంద కిలోమీటర్ల పరిధి, మూడో విధానం 25 కిలోమీటర్ల మేర పరిధికి సమాచారం చేర్చుతున్నారు. 25 కిలోమీటర్ల మేర దూరాన్ని పరిశీలించే రాడార్ ద్వారా ఇప్పటివరకు ఆరు జోన్లు కూకట్‌పల్లి, సికింద్రాబాద్, శేరిలింగంపల్లి, చార్మినార్, ఎల్బీనగర్, ఖైరతాబాద్‌లతో పాటు మేడ్చల్ జిల్లాలో కొంత భాగం, షాద్‌నగర్ చుట్టుపక్కల ప్రాంతాలకు వాతావరణ సమాచారం అందుతున్నది. ఇదే రాడార్‌లో 150 డివిజన్ల పటాలను చేర్చి..వార్డుల వారీగా సమాచారాన్ని తీసుకుంటున్నారు.

సింగపూర్ వేదికగా సీసీఎంబీకి పురస్కారం

సిటీబ్యూరో, మే 25 (నమస్తే తెలంగాణ) : సింగపూర్ వేదికగా జరిగిన అంతర్జాతీయ సదస్సులో సీసీఎంబీకి చెందిన యువ పరిశోధకురాలు అఖిలారమేశ్ సత్తా చాటింది. ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ మాగ్నెటిక్ రిసోనెన్స్ ఇన్ మెడిసిన్ సమావేశంలో ఆమె అధ్యయనానికి అరుదైన పురస్కారం దక్కింది. అధ్యయన ప్రసంగానికి రెండో బహుమతిని పొందారు. సీసీఎంబీలో న్యూరో సంబంధిత వ్యాధులు, పరిష్కార మార్గాలపై స్కాలర్‌గా వ్యవహరిస్తుండగా, ఆమెకు దక్కిన అరుదైన బహుమతిపై సీసీఎంబీ వర్గాలు అభినందనలు తెలిపాయి.

KL (DEEMED TO BE UNIVERSITY) vijayawada | KLH (DEEMED TO BE UNIVERSITY) Hyderabad
#WeAreFutureReady
NAAC A++ ACCREDITED BY GRADE | RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC, STATUTORY BODY OF MHRD | 44 YEARS OF EDUCATIONAL LEADERSHIP 2023 | nirf 28 AMONG ALL UNIVERSITIES
KONERU LAKSHMAIAH EDUCATION FOUNDATION (DEEMED TO BE UNIVERSITY)
INDIA'S NO.1 CHOICE FOR CAREER ORIENTED EDUCATION (PLACEMENTS & HIGHER STUDIES)
4 students of Vijayawada campus & 3 students of Hyderabad Campus are placed with
₹51 LAKH PER ANNUM
SUCCESSFULLY PLACED ALL ELIGIBLE & REGISTERED STUDENTS IN 2023-24 ACADEMIC YEAR
PLACEMENT STATISTICS 2023-24
50.57CTC HIGHEST PAY PACKAGE
8.4LPA AVERAGE PAY PACKAGE
1600+ Super Dream & Dream Offers
900+ Industries Connected across National & international
600+ Pre Final Year Students Placement Offers
1200+ Students placed in 2023-24 with CTC above 10 LPA.
Marquee Companies with Salaries around 60 Lakhs
Super Dream Companies with Salaries around 40 Lakhs
Dream Companies with Salaries around 10 Lakhs
128+ Startups | 100+ Accelerators - National & International | 20 crores funding for Startups | 27000 sft Incubation Space | 10000 sft Fab Lab
Skill Development
- 32 skill centers and academies on campus
- 8820 job offers from top companies in 2022-23 and 2023-24
- 15755 students attained global certifications.
- INR 60 Lakhs CTC Highest pay achievedThrough Skill based hiring in 2023
Research & Development
- 38,284 Publications.
- 88,181 Citations.
- 932 Published Patents.
- 408 Books and Book Chapters Published.
- 85.6 Crores Funded Projects.
- 26 Young Scientist Awardees.
- 20 Women Scientist Awardees.
- 7 UGC Research Awardees.
- 15 Granted Patents.
- 36 Research Centers of Excellence.
Faculty
- 12 of our faculty are among the Top 2% of the World's Top Researchers
- 1400+ Eminent Faculty
- 750+ Doctoral Professors
- 520+ Pursuing Ph.D.
- 360+ Faculty from Across the Globe
- 12+ Years of Average Experience Faculty with Industrial & Teaching Experience
- 20% Courses taught by Industry experts
- 15:1 Student-to-Faculty Ratio
Global Connect
- 92 Global Universities Partnerships
- 36 Country Students
- 362 International Research Supervisors
- 406 Internships Abroad
- 258 International Visiting Faculties Acceptance
- 812 International Students
Academics
- Fully Flexible Choice Based Credit System
- Learners' Centric Academic Environment
- Outcome Based Education (OBE)
- Design your own Degree
- Degree with Specialization
- Degree with Honor & Minors
- Option for Change of Branch
- Credits for MOOCs
- Credit Transfer
- Higher Order Teaching Pedagogies
- Blended learning
- Flipped Classroom
- Project based Learning
- Capstone Projects
- Peer Mentoring & Learning
- Lab Taken to Class
Outreach (Smart Village Program)
- 112 Adopted Villages
- 323 Gross Root Innovations
- 104 NGO'S Collaborations
- 32 Govt. Dept Collaborations
- 51 Rural Dev. Programs
- 10.12 Crores Worth of Societal Research
100 CRORES WORTH OF MERIT SCHOLARSHIPS FOR ALL REGISTERED & ELIGIBLE CANDIDATES.
DESIGN YOUR OWN DEGREE
Degree with -Specialization -Minor Program -Double Major
Dual Degree with -Semester abroad programs -Twinning Programs in International Universities (2+2 Or 3+1)
INTERNATIONAL PROGRAM FOR STUDENTS
SEMESTER ABROAD | STUDY TOURS | STUDENT EXCHANGE | INTERNSHIP ABROAD | CUSTOMIZED SUMMER INTERNSHIP
Program we offer: Engineering | Management | Agriculture | Architecture | Law | Commerce | Fine Arts | Pharmacy | Science & Humanities
SCAN TO APPLY
DIRECTOR OF ADMISSIONS: 9490361111 ADMISSIONS OPEN FOR 2024-25
ADMISSIONS HELP DESK : 9550344777 | 7997998378 | 9133925000 | 9133926000 | 9154967918 | 7997998380 | 7997998382 | 7997995708
4000+ STUDENTS PLACED IN 400+ COMPANIES WITH A PACKAGE OF 12-51 LAKH